bluebytes
news that matters

ఈనాడు
THE HEART AND SOUL OF ANDHRA PRADESH

Saturday, October 23, 2010

**Lodha project launched**

Publication: Eenadu, Edition: Hyderabad, Journalist: Bureau, Page No: 21, Location: Top-Left, Width(cms): 23, Height(cms): 14, Size(sq.cms): 322

# ఆరంభం అదుర్స్

## 'స్థిరాస్తి'తో లోధా గ్రూప్ సీఎంవో

'పెరిగే జనాభాకు సరిపడా ఇళ్లు మన నగరాల్లో లేవు. కాబట్టి ఈ రంగానికి గిరాకీ తగ్గే ప్రసక్తే లేదు. కాకపోతే ఏయే తరహా ఇళ్లను ప్రజలు కోరుకుంటున్నారో తెలుసుకుని ప్రాజెక్టులను ఆరంభిస్తే.. పరిస్థితులతో సంబంధం లేకుండా ఫ్లాట్లు అమ్ముడవుతాయని లోధా గ్రూప్ సీఎంవో ఆర్.కార్తీక్ తెలిపారు. సనత్‌నగర్‌లో 'లోధా కాసా ప్యారడిజో'ను ఆరంభించిన సందర్భంగా ఏర్పాటైన సమావేశంలో.. ఆయన తమ కొత్త ప్రాజెక్టు గురించి ప్రత్యేకంగా వివరించారు.



'నగరం నడిబొడ్డున.. మౌలిక సదుపాయాలు అభివృద్ధి చెందిన ప్రాంతంలో.. అందుబాటు ధరలో ఆధునిక సౌకర్యాల్ని అందించాలన్న ఉద్దేశంతో 'కాసా' పేరిట ఇళ్లను నిర్మిస్తున్నాం. ఇప్పటికే ముంబైలో 11,000 కుటుంబాలు ఆనందంగా నివసిస్తున్నాయి. అదేవిధంగా హైదరాబాద్ వాసులూ సంతోషంగా నివసించాలన్న ఉద్దేశంతో.. సనత్‌నగర్ బస్టాండ్ సమీపంలో 'కాసా ప్యారడిజో'ను ఆరంభించాం. మా ప్రాజెక్టు పక్కనే సనత్‌నగర్ ఎంఎంటీఎస్ స్టేషన్ ఉండటం వల్ల.. ఇక్కడ్నుంచి ఎక్కడికైనా సులువుగా ప్రయాణం చేయవచ్చు.

◆ ప్రాజెక్టును ప్రకటించామో లేదో.. అప్పుడే 70 ఫ్లాట్లను విక్రయించాం. సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లు, వృత్తి నిపుణులు, వ్యాపారులు, చిన్నతరహా పారిశ్రామికవేత్తలు.. ఇలా చాలామంది 'కాసా ప్యారడిజో'లో నివసించడానికి ఆసక్తి చూపిస్తున్నారు. దేశంలో ప్రముఖ ఆర్కిటెక్ట్ హాఫీజ్ కాంట్రాక్టర్ ఈ ప్రాజెక్టును రూపొందించారు. రూ.300 కోట్ల పెట్టుబడితో నిర్మాణాన్ని తీర్చిదిద్దుతున్నాం. దేశవ్యాప్తంగా 80 లక్షల చదరపు అడుగుల స్థలాన్ని అందజేశాం. ప్రస్తుతం 3 కోట్ల చదరపు అడుగుల స్థలాన్ని అభివృద్ధి చేస్తున్నాం. 2013లో ఈ ప్రాజెక్టును పూర్తి చేస్తాం.'

పేరు: కాసా ప్యారడిజో
సంస్థ: లోధా గ్రూప్ (ముంబాయి)
ఎక్కడ: సనత్‌నగర్ బస్టాండ్ వద్ద
విస్తీర్ణం: 10.6 ఎకరాలు
సంఖ్య: 830, టవర్లు: 24
ఎత్తు: స్టిల్ట్+7
బిల్టప్ ఏరియా: 1215–2160 (చ.అ.)
ధర: రూ.2,997 (చ.అ.)
రూ.40–80 లక్షలు

